సాక్షి విజయనగరం

బుధవారం ၊ 1 ၊ మే ၊ 2024



నాడు దుర్భిక్షం.. నేడు సస్యశ్యామలం - 8లో

టీడీపీ హయాంలో కరువు ఆవరిస్తే.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సాగు కలిసొచ్చింది.



వైఎస్సార్‌సీపీలో భారీగా చేరికలు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ సంక్షేమ పాలనకు ప్రజా మద్దతు లభిస్తోంది. పార్టీలోకి చేరికలు జోరందుకున్నాయి. - 8లో



జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు కళ్యాణి - 8లో

గరివిడికి చెందిన రేణుక కళ్యాణి 84 కిలోల పవర్ లిఫ్టింగ్ విభాగంలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది.

న్యూస్‌రీల్

2న 'మత్స్యకార భరోసా'కు అర్హుల వివరాల నమోదు

● మత్స్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ నిర్మలాకుమారి

పూసపాటిరేగ: మత్స్యశాఖ కమిషనర్, కలెక్టర్ ఆదేశాలతో జిల్లాలో మత్స్యకార భరోసా–వేట నిషేధ భృతి పథకానికి అర్హుల వివరాలను ఈ నెల 2న అన్ని ఫిష్‌ల్యాండింగ్ కేంద్రాల్లో నమోదు చేస్తామని, మత్స్యకారులందరూ సహకరించాలని విజయనగరం మత్స్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్.నిర్మలాకుమారి కోరారు. ఫిష్‌ల్యాండింగ్ కేంద్రాల్లో ఉన్న బోట్లకు సంబంధించిన పేర్లతో పాటు రిజిస్ట్రేషన్ పత్రం, బ్యాంకు పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు, వాలిడ్ ఫిషింగ్ లైసెన్సు తదితర పత్రాలను అధికారులకు చూపించి సహకరించాలని కోరారు. అర్హులందరికీ రూ.10 వేలు చొప్పున నేరుగా లబ్ధిదారుని బ్యాంకు ఖాతాకు ప్రభుత్వం జమచేస్తుందన్నారు.

రవికి మృదంగంలో టాప్ గ్రేడ్



ఆకాశవాణి డైరెక్టర్ రామ్‌గోపాల్ చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న రవి

విజయనగరం టౌన్: పట్టణానికి చెందిన మృదంగ విద్వాంసుడు డాక్టర్ మండపాక రవి ఆకాశవాణి విశాఖపట్టణం కేంద్రం నుంచి మృదంగ విభాగంలో ఉన్నతశ్రేణి (టాప్ గ్రేడ్) విద్వాంసునిగా ఎంపికయ్యారు. ఈ మేరకు ఢిల్లీ నుంచి వచ్చిన ధ్రువీకరణ పత్రాలను ఆకాశవాణి కేంద్ర సంచాలకుడు పి.వి.రామ్‌గోపాల్ విశాఖ కార్యాలయంలో రవికి మంగళవారం అందజేసి అభినందించారు. సంగీత వైభవానికి విశేష కృషిచేస్తున్నందుకు, అనేక మంది కళాకారులను ప్రపంచానికి పరిచయం చేస్తున్న రవికి చక్కని గుర్తింపు లభించిందన్నారు. ఆయనకు పలు సంస్థల ప్రతినిధులు, కళాభిమానులు, శిష్యబృందం అభినందనలు తెలిపారు.

ఘనంగా సంగీత కళాశాల 105వ వార్షికోత్సవం



విద్యార్థుల నృత్యప్రదర్శన

విజయనగరం టౌన్: మహారాజా ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల 105వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కేవీఎల్ఎన్ శాస్త్రి ఆధ్వర్యంలో మహనీయులకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళాశాల కచేరీ మందిరంలో సాయంత్రం కళాశాల విద్యార్థులతో సంగీత, నృత్య కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గైనకాలజిస్ట్ డాక్టర్ జి.సన్యాసమ్మ మాట్లాడుతూ కళలకు కాణాచిగా ప్రసిద్ధికెక్కిన సంగీత కళాశాలలో విద్యనభ్యసించిన ఎంతోమంది విద్యార్థులు ఉన్నతశిఖరాలను అధిరోహించారన్నారు. కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యనిపుణులు గొట్టుముక్కల రవివర్మ, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



బొబ్బిలి మండలం మెట్టవలస వద్ద ఒకే చోట సచివాలయ సముదాయం

బొబ్బిలిలో అభివృద్ధి జోరు

బొబ్బిలి నియోజక వర్గంలో అభివృద్ధి జోరందుకుంది. కేవలం 58 నెలల జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాలనలో ఇంటింటికీ సంక్షేమ పాలన చేరువైంది. 'నవరత్న'వికాసం స్పష్టంగా కనిపిస్తోంది. చెరకు రైతుల బకాయిలు అందాయి. రెవెన్యూ సేవలను అందించే ఆర్డీఓ కార్యాలయం అక్కరకు వచ్చింది. ఎస్సీలు సాగుచేసే భూములకు సర్వహక్కులూ కలిగాయి. రాకపోకలకు వీలుగా రోడ్ల విస్తరణ పనులు పూర్తయ్యాయి. నియోజకవర్గ ప్రజలకు వివిధ సంక్షేమ, అభివృద్ధి పనుల కోసం రూ.2,508.41కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసి బొబ్బిలికి కొత్త కళను తీసుకొచ్చింది. రాజుల వలే ఉత్తుత్తి పాలన కాదు.. ఇది సామాన్యుడు చేసి చూపించిన అభివృద్ధి పాలనగా ప్రజల్లో చెరగని ముద్రవేసింది. – బొబ్బిలి

- వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో సమపాళ్లలో సంక్షేమం, అభివృద్ధి
- ఇంటింటా 'నవరత్న' వికాసం
- రోడ్ల విస్తరణ
- కొత్తగా ఆర్డీఓ కార్యాలయం ఏర్పాటు
- చెరకు రైతుల బకాయిలు రూ.42 కోట్ల చెల్లింపు
- 845 మంది హరిజన, గిరిజన రైతులకు 632.68 ఎకరాల భూ పంపిణీ

సచివాలయాల సంఖ్య: **98**

గ్రామ సచివాలయాలు :**82**

వార్డు సచివాలయాలు: **16**

ఒక సచివాలయ భవన నిర్మాణ అంచనా: రూ.**40**లక్షలు

భవన నిర్మాణాల అంచనా వ్యయం: రూ.**39.20** కోట్లు

గ్రామ సచివాలయ ఉద్యోగుల సంఖ్య: **880** మంది


వార్డు ఉద్యోగుల సంఖ్య: **176** మంది

వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక బొబ్బిలి నియోజకవర్గంలో సంక్షేమ, అభివృద్ధి పథకాలకు వెచ్చించిన మొత్తం:

మండలాల వారీగా :	
బొబ్బిలి(అర్బన్, రూరల్)	రూ.981.42 కోట్లు
రామభద్రపురం	రూ.579.55 కోట్లు
తెర్లాం	రూ.520.78 కోట్లు
బాడంగి	రూ.426.66కోట్లు
నియోజకవర్గ లబ్ధి మొత్తం	రూ.2,508.41కోట్లు
మొత్తం లబ్ధిదారుల సంఖ్య	7,62,537

చెరకు రైతులకు అండగా..

ఉమ్మడి విజయనగరం జిల్లాలోని 12 మండలాల్లోని చెరకు రైతులకు ఎన్‌సీఎస్ సుగర్స్ ఎగ్గొట్టిన బకాయిలు రూ.42 కోట్లను చెల్లించిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానిదే. ఇక్కడ ఫ్యాక్టరీ మూసేస్తే సంకిలిలోని చెరకు ఫ్యాక్టరీకి చెరకు తరలించే ఏర్పాట్లు చేసి రైతులను ఆదుకుంది. అందుకే.. ఈ ప్రాంత చెరకు రైతులకు జగన్‌మోహన్‌రెడ్డి అంటే ప్రత్యేక అభిమానం.



● 'తోటపల్లి'కి పెద్దపీట

తోటపల్లి కుడి ప్రధాన కాలువ పరిధిలోని పార్వతీపురం నుంచి చీపురుపల్లి వరకూ కాలువ ఆధునీకరణ పనులకు రూ.62.4 కోట్లను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మంజూరు చేసింది. ఇప్పటికే నాలుగు మండలాలకు పిల్ల కాలువలను ఏర్పాటు చేసి రైతన్నల సాగుకష్టాలు తీర్చింది. బొబ్బిలి, బాడంగి, తెర్లాం మండలాల్లోని భూములను సస్యశ్యామలం చేసింది.

● అందుబాటులో ఆర్డీఓ కార్యాలయం

బొబ్బిలిలో ఆర్డీఓ కార్యాలయం ఏర్పాటు చేయాలన్నది బొబ్బిలి వాసుల చిరకాల కోరిక. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక దానిని నెరవేర్చింది. పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా ఇక్కడి గ్రోత్ సెంటర్‌లో ఆర్డీఓ కార్యాలయం ఏర్పాటు చేసింది. గిరిజన యూనివర్సిటీకి సుమారు 600 ఎకరాల భూమిని సేకరించి అప్పగించే పని ఇక్కడ నుంచే పూర్తిచేసింది.

● భూ యజమానులుగా మారిన ఎస్సీలు

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చొరవతో ఎస్సీలందరూ భూ యజమానులయ్యారు. వారు సాగుచేస్తున్న భూములకు హక్కులు కలిగాయి. రైతుభరోసా కింద పెట్టుబడి సాయంతో పాటు విత్తనాలు, ఎరువులు రాయితీపై అందుతున్నాయి. నియోజకవర్గంలో 845 మంది దళితులకు కోట్ల రూపాయలు విలువ చేసే 632.68 ఎకరాల భూమికి సర్వాధికారాలూ లభించాయి.

రూ.3.24 కోట్లతో సీహెచ్‌సీ అభివృద్ధి

గత టీడీపీ ప్రభుత్వం బొబ్బిలి సీహెచ్‌సీని నిర్లక్ష్యం చేసింది. కేవలం 30 పడకలతోనే వైద్యసేవలందేవి. వైద్యులు, మౌలిక వసతులు లేకపోయినా ఏనాడూ రాజులు పట్టించుకోలేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.3.24 కోట్లతో ఆస్పత్రికి ఆధునిక సొబగులద్దింది. 50 పడకలకు స్థాయిని పెంచింది. అధునాతన పరికరాలు సమకూర్చింది. వైద్యులు, సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించింది. బొబ్బిలి పరిసరాల్లోని 8 మండలాల ప్రజల ఆరోగ్య అవసరాలు తీర్చేలా తీర్చిదిద్దింది.

రూ.10 కోట్ల ఖర్చుతో ప్రధాన రోడ్డు విస్తరణ

నిధులు సిద్ధంగా ఉన్నప్పటికీ రాజులకు పరిపాలన చేతకాక కేవలం ఒకే ఒక్క ప్రధాన రోడ్డును విస్తరింపజేయలేకపోయారు. సంవత్సరాల తరబడి సమావేశాలు నిర్వహించడమే తప్ప పని మాత్రం ప్రారంభం కాలేదు. మంత్రి కాన్వాయ్ ఆ రోడ్డున రాలేక గాంధీ బొమ్మ రోడ్డున వచ్చే పరిస్థితి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సుమారు రూ.10కోట్ల ఖర్చుతో రోడ్డు విస్తరణ పనులు పూర్తిచేశారు. బొబ్బిలి వాసులకు ప్రయాణ కష్టాలను దూరం చేశారు.

● రూ. కోటి ఖర్చుతో పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను నిర్మించింది. పట్టణ ప్రజలకు ఆరోగ్య భరోసా కల్పించేలా తీర్చిదిద్దింది.



కాలనీలకు కొత్త'బాట'లు..

బొబ్బిలి పట్టణంలోని పలు కాలనీలకు రూ.3.5 కోట్ల ఖర్చుతో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రోడ్లు నిర్మించింది. నాయుడు కాలనీ, ఇందిరమ్మ కాలనీ, పెద బజారు, మల్లంపేట, రంగరాయపురం, పెంట, పింద్రంగి వలస ఇలా నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, మున్సిపాలిటీలో మొత్తంగా 13.45 కోట్లతో రోడ్లు వేసింది.

పారాది వద్ద వంతెన కుంగిపోయి వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వెంటనే స్పందించి రూ.40 లక్షల ఖర్చుతో మరమ్మతులు చేయడమే కాకుండా పక్కనే రూ. కోటితో కాజ్‌వే నిర్మించి వాహన రాకపోకల ఇబ్బందులను తొలగించింది. కొత్తగా వంతెన నిర్మాణ పనులకు రూ.12 కోట్లు మంజూరు చేసింది.



బొబ్బిలి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం 58 నెలల్లో అందించిన ఆర్థిక 'సంక్షేమం' ఇలా...

పథకం పేరు	లబ్ధిదారుల సంఖ్య	లబ్ధి మొత్తం (రూ.కోట్లలో)
రైతు భరోసా	41,242	259.02
సున్నా వడ్డీ పంట రుణాలు	20,588	3.38
డాక్టర్ వైఎస్సార్ పంటల బీమా	5,535	140.77
డాక్టర్ వైఎస్సార్ యంత్రసేవ	400	2.43
డాక్టర్ వైఎస్సార్ పశునేస్తం	908	2.68
జగనన్న పాల వెల్లువ	2,400	18
జగనన్న జీవక్రాంతి	503	3.77
ఫాడర్ సీడ్	2,422	0.05
వైఎస్సార్ పశుబీమా	1,371	0.242
జగనన్న గోరుముద్ద	1,03,597	16.96
జగనన్న అమ్మ ఒడి	98,128	147.19
జగనన్న విద్యాకానుక	25,060	17.38
వైఎస్సార్ పెన్షన్ కానుక	46,936	631.33
వైఎస్సార్ చేయూత	30,882	91.07
జగనన్న తోడు వడ్డీ	16,385	0.39
జగనన్న తోడు	17,093	17.28
వైఎస్సార్ సున్నా వడీ	72,341	24.48
బ్యాంకు లింకేజీ	77,792	819.51
వైఎస్సార్ ఆసరా	66,405	103.86
ఉన్నతి	917	4.29
వైఎస్సార్ బీమా	629	10.15
స్త్రీనిధి	4678	92.64
జగనన్న విద్యా దీవెన	27,528	51.24
జగనన్న వసతి దీవెన	25,995	24.17
పాస్టర్ల ఆందోరియం	05	0.33
ఇమ్మాన్,మోజామ్స్ ఆందోరియం	04	0.06
డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	39,576	72.99
వైఎస్సార్‌సంపూర్ణ పోషణ	12,070	53.44
వైఎస్సార్ వాహన మిత్ర	7,254	7.25
జగనన్న చేదోడు	3,046	11.09
వైఎస్సార్ కాపు నేస్తం	930	2.29
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	688	1.93
వైఎస్సార్ నేతన్న నేస్తం	163	2.36
స్వయం ఉపాధి స్కీం (వ్యక్తిగత)	280	2.29

భూముల కొనుగోలు చేసి దళితులకు అప్పగింత...

మండలం	గ్రామం	లబ్ధిదారులు	విస్తీర్ణం (ఎకరాల్లో)
బొబ్బిలి	అలజంగి	123	76.06
రామభద్రపురం	కోట శిర్లాం	16	14.59
తెర్లాం	అంట్లవార	10	9.86
బాడంగి	భీమవరం	34	40.36
	హెచ్ పాల్తేరు	02	02.00
	కోడూరు	06	8.15
	ముగడ	23	24.74
	పాల్తేరు	07	8.04

అసైన్డ్ భూములకు శాశ్వత హక్కుల కల్పన ఇలా..

మండలం	లబ్ధిదారుల సంఖ్య	విస్తీర్ణం (ఎకరాల్లో)
బొబ్బిలి	233	122.11
రామభద్రపురం	228	245.85
బాడంగి	53	24.11
తెర్లాం	72	37.26
అతుకుబడి భూములు ఇలా ...		
తెర్లాం (విజయరాంపురం, పుల్లేరువలస)	38	19.55

బుడా కార్యాలయం ఏర్పాటు

బుడా ఏర్పాటు చేసినా చైర్మన్ కూర్చొనేందుకు కనీసం కుర్చీలేని పరిస్థితి. వైఎస్సార్ సీపీ వచ్చాక బుడా కార్యాలయాన్ని ఏర్పాటు చేసి మహిళకు చైర్‌పర్సన్ పదవిని అప్పగించింది. ప్రస్తుతం రెండు జిల్లాల పరిధిలో బుడా కార్యాకలాపాలు వేగవంతంగా సాగుతున్నాయి.

● బొబ్బిలి పట్టణం సమీపంలోని రామన్నదొరవలస వద్ద 2,200 ఇళ్లతో జగనన్న కాలనీ నిర్మాణమవుతోంది. ఇక్కడ ప్రజలకు సబ్ స్టేషన్‌ను ఇటీవలే ప్రారంభించారు. రూ.5.50 కోట్లతో అమృత్ పథకం ద్వారా తాగునీటి పథకం కూడా మంజూరైంది. అలాగే టిట్కో ఇళ్లను కూడా త్వరలోనే అప్పగించనున్నారు.



● టీడీపీ ప్రభుత్వం రైతులకు బకాయిపెట్టిన రూ.90లక్షల ధాన్యం బకాయిలను వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక చెల్లింపులు చేసింది. రైతులను ఆర్థికంగా ఆదుకుంది.

చిరుద్యోగులకు 'సంక్షేమ' బాసట

విజయనగరం అర్బన్/రాజాం:

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి 58 నెలల పాటు సాగించిన సంక్షేమ పాలన ఇప్పుడు చిరుద్యోగులకూ చేరువకానుంది. వారి కుటుంబాల్లోనూ సంక్షేమ వికాసం కనిపించనుంది. వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోలో 25వేల లోపు జీతం తీసుకుంటున్న చిరుద్యోగులు, వివిధ శాఖల్లో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేస్తామని పేర్కొనడంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. జగన్‌మోహన్‌రెడ్డి మాట ఇచ్చారంటే నెరవేర్చుతారని, చంద్రబాబు వలే మోసం చేసే తత్వం కాదంటూ వ్యాఖ్యానిస్తున్నారు.

ప్రయోజనాలు బోలెడు..

జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టో ప్రకారం చిరుద్యోగులు, వారి పిల్లలకు జగనన్న అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, ఆరోగ్యశ్రీ, పేదలందరికీ ఇళ్లు, రైతుభరోసా, వైఎస్సార్ ఆసరా, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలు వర్తిస్తాయి. జిల్లాలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న దాదాపు 6,732 మంది ఉద్యోగులకు లబ్ధి చేకూరనుంది. అత్యధికంగా వైద్య శాఖలో అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, హోంగార్డులు, 108, 104 వాహనాల డ్రైవర్లు, ఆశ వర్కర్లకు ప్రయోజనం కలుగుతుంది. సొంతింటి భాగ్యంతో పాటు వైద్యం, పిల్లల చదువు కష్టాలు గట్టెక్కుతాయి. సీఎం నిర్ణయంపై అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు.



చిరుద్యోగులకు భరోసా



చిన్నదైనా ప్రభుత్వ ఉద్యోగి అనగానే ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిలుపుదల చేస్తున్నారు. అటువంటిది అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులను గుర్తించి, వారికి కూడా నవరత్నాల పథకాలు అందిస్తామని చెప్పడం చాలా మంచి నిర్ణయం. ఆర్థిక కష్టాలు గట్టెక్కుతాయి. ప్రతీ ఇంట సంక్షేమ వికాసం కనిపిస్తుంది.

– బూరాడ అప్పలనాయుడు, న్యాయవాది, రాజాం

మంచి నిర్ణయం



వేతనం రూ.25 వేలు కంటే తక్కువగా వచ్చే ప్రభుత్వ ఉద్యోగులకు చాలా కష్టాలు ఉన్నాయి. ఖర్చులు కూడా అధికంగా ఉంటున్నాయి. అటువంటి వారికి నవరత్నాల సంక్షేమ పథకాలు అందించడం మేలు జరుగుతుంది. పిల్లల చదువుకు ఫీజురీయింబర్స్‌మెంట్‌వర్తిస్తుంది. ఆర్థిక కష్టాలు గట్టెక్కుతాయి.

– గడే రామారావు, ప్రైవేట్ జేఎల్, ముకుందపురం, సంతకవిటి మండలం

కల్లబొల్లి మాటలు కాకుండా..



వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కల్లబొల్లి మాటలు చెప్పరు. సాధారణ ప్రజలతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగుల ఆర్థిక ఇబ్బందులపై దృష్టిసారించారు. పని ఒత్తిడిని తగ్గించే చర్యలు తీసుకున్నారు. చిరుద్యోగులకు ఇబ్బందులు లేకుండా చేసేందుకు మేనిఫెస్టోలో వారికి కూడా సంక్షేమ పథకాలు అందేలా చేస్తానని చెప్పడం చాలా మంచి నిర్ణయం. అందరికీ ఆమోదయోగ్యమైనది.

– మొయ్యి రామారావు, విశ్రాంత ఉపాధ్యాయుడు, ఆదవరం, రేగిడి మండలం

చెప్పారంటే చేస్తారు..



ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఏదైనా నిర్ణయం తీసుకున్నారంటే చేస్తారు. ఆయన ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో క్రమబద్ధంగా ఉంది. ఆర్థిక అసమానతలు రూపుమాపే మేనిఫెస్టో ఇది. రాష్ట్ర బడ్జెట్, ఆదాయానికి తగ్గవిధంగా రూపొందించారు. కొత్తగా ప్రభుత్వ చిరుద్యోగులకు న్యాయం చేసే విధివిధానాలు ఇందులో కనిపిస్తున్నాయి. – పొట్టా సత్యనారాయణగుప్త, ఆర్థికవేత్త, రాజాం

ప్రణాళికా బద్ధమైన మేనిఫెస్టో



వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో ప్రణాళికా బద్ధమైనది. గతంలో ఏ ప్రభుత్వం ఇటువంటి మేనిఫెస్టో తయారు చేయలేదు. సంక్షేమ పథకాలను చిరుద్యోగులకు వర్తింపజేయడం శుభదాయకం. సంక్షేమ పథకాలు వారికుటుంబాల్లో కొత్తవెలుగును ప్రసాదిస్తాయి. – లావేటి గణపతిరావు, రిటైర్డ్ ఎలక్ట్రికల్ ఉద్యోగి, అంబఖండి, రేగిడి మండలం

నేడు బొబ్బిలిలో జగన్ ప్రచార భేరి

- బొబ్బిలి మెయిన్‌రోడ్డు సెంటర్‌లో రోడ్డు షో
- ఉదయం 10 గంటలకు సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగం
- ఏర్పాట్లను పరిశీలించిన వైఎస్సార్‌సీపీ రీజనల్, డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్లు వై.వి.సుబ్బారెడ్డి, మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే శంబంగి
- సీఎంకు ఘనంగా స్వాగతం పలికేందుకు పార్టీ శ్రేణుల ఏర్పాట్లు





సభా ఏర్పాట్లను పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు వై.వి.సుబ్బారెడ్డి, మజ్జి శ్రీనివాసరావు, శంబంగి తదితరులు

సాక్షి ప్రతినిధి, విజయనగరం: 'మేమంతా సిద్ధం' అంటూ గత వారం విజయనగరం జిల్లా చెల్లూరులో నిర్వహించిన బహిరంగసభ అశేష జనవాహినితో దద్దరిల్లిన సంగతి చూశాం. అంతకుమించిన ఉత్సాహంతో వైఎస్సార్‌సీపీ శ్రేణులు మలివిడత ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం బొబ్బిలి గడ్డపై అడుగుపెడుతున్న ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 'మీ డ్రీమ్సే నా స్కీమ్స్' అంటూ తన 58 నెలల పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఆయన చెల్లూరు సభలో వివరించడం ప్రజలను చక్కగా ఆకట్టుకుంది. అవే కార్యక్రమాలను మరింత ప్రయోజనంతో కొనసాగించడానికి ఇటీవల ప్రకటించిన నవరత్నాల ప్లస్ మేనిఫెస్టోపై ప్రజల్లో చర్చ సాగుతోంది. వాటిని బొబ్బిలి సభలో సీఎం వివరిస్తారని పార్టీ శ్రేణులు భావిస్తున్నా యి. ముఖ్యమంత్రికి ఘనంగా స్వాగతం పలకడానికి పార్టీ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

సీఎం పర్యటన ఇలా...

సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం ఉదయం తాడేపల్లిలోని తన నివాసం నుంచి బయల్దేరి విమానంలో 9 గంటలకు విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో 10 గంటలకల్లా బొబ్బిలి వస్తారు. రాజా కాలేజీ గ్రౌండ్స్‌లో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్, కోర్టు జంక్షన్, పోలీస్‌స్టేషన్, వాటర్‌ట్యాంక్ ఏరియా మీదుగా స్టైల్ బజారు వరకూ రోడ్డు షో నిర్వహించనున్నారు. శ్రీ కళాభారతి మున్సిపల్ ఆడిటోరియం మీదుగా లోకబందు ఆడిటోరియం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభ ప్రదేశానికి చేరుకుని ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. తర్వాత మళ్లీ అదే మార్గంలో హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడి నుంచి అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో ఎన్నికల ప్రచార కార్యక్రమానికి సీఎం జగన్ వెళ్లనున్నారు. హెలిప్యాడ్, రోడ్డు షో ఏర్పాట్లను మంగళవారం వైఎస్సార్ సీపీ రీజనల్, డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్లు వై.వి.సుబ్బారెడ్డి, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు, పార్టీ నాయకులు పరిశీలించారు. ఎస్పీ దీపిక ఆధ్వర్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

క్లుప్తంగా

సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా అప్పలనాయుడు


డాక్టర్ అప్పలనాయుడు

విజయనగరం ఫోర్ట్: ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ సంబంగి అప్పలనాయుడు నియమితులయ్యారు. ఈ మేరకు వైద్య విద్య సంచాలకులు ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సూపరింటెండెంట్‌గా పని చేసిన డాక్టర్ అనిలాసునందని పదవీ విరమణ పొందారు.

జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు కళ్యాణి


జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన కళ్యాణిని అభినందిస్తున్న కళాశాల సిబ్బంది

చీపురుపల్లి రూరల్(గరివిడి): గరివిడి ఎస్‌డీఎస్ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం కంప్యూటర్ సైన్సు చదువుతున్న రేణుక కళ్యాణి 84 కిలోల పవర్ లిఫ్టింగ్ విభాగంలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఇటీవల ఆంధ్ర విశ్వవిద్యాలయం స్థాయిలో జరిగిన పోటీల్లో ఈ విద్యార్థిని ప్రతిభ చాటింది. మే నెల 18న తమిళనాడులో జరగబోయే అంతర జాతీయ ఇంటర్ విశ్వవిద్యాలయం పోటీల్లో ఆంధ్ర విశ్వవిద్యాలయం తరఫున పాల్గొని సత్తాను కనబరచనుంది. కళ్యాణిని పీడీ బి.శ్రీను, సెక్రటరీ బి.రవి, హెచ్‌ఓడీ డా.బాలభారతి తదితరులు అభినందించారు.

మహిళ ఆత్మహత్య

భోగాపురం: మండలంలోని అప్పన్నపేట గ్రామానికి చెందిన వనుం నరసమ్మ(36) మనస్తాపంతో సోమవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడింది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు.. నరసమ్మ భర్త సన్యాసిరావు ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. సన్యాసిరావు విధులు ముగించుకుని సోమవారం రాత్రి ఇంటికి వచ్చాడు. ఆ సమయంలో భార్య అన్నం, కూర వండి చారు చేయకపోవడంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. దీంతో ఒకరిపై ఒకరు అలిగి ఎవరు భోజనం చేయలేదు. దీంతో మనస్తాపం చెందిన నరసమ్మ సోమవారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని సుందరపేట సీహెచ్‌సీకి తరలించారు. మృతురాలి కూమార్తె పీత సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ సూర్యకుమారి తెలిపారు.

శిక్షణతో ఉపాధి

విజయనగరం అర్బన్: శిక్షణ తరగతుల్లో నేర్చుకున్న నైపుణ్యాన్ని ఉపాధి కల్పనకు సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ నోడల్ అధికారి డి.సుబ్రహ్మణ్యం అన్నారు. జీఎంఆర్ వరలక్ష్మి ఉపాధి శిక్షణ కేంద్రంలో మంగళవారం జరిగిన శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుంటే మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని సూచించారు. జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ అందించిన విద్యుత్ పరికరాలను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ అసోసియేట్ మేనేజర్ నాగరాజు, సెంటర్ ఇన్‌చార్జి కేవీరమణ పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్ పోటీల్లో సత్తాచాటిన క్రీడాకారులు

తెర్లాం: జాతీయ స్థాయి జూనియర్స్ సౌత్ జోన్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో జిల్లాకు చెందిన తొమ్మిది మంది క్రీడాకారులు అత్యుత్తమ ఆటతీరును కనబరిచి జాతీయ స్థాయిలో ఏపీ బాలురు, బాలికల జట్లు ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించేందుకు తమ సత్తాను చాటారు. కర్నాటక రాష్ట్రంలోని తుముకూర్‌లో ఈ నెల 27 నుంచి జాతీయ స్థాయి జూనియర్స్ సౌత్‌జోన్ సాఫ్ట్‌బాల్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బాలుర జట్టు ప్రథమ స్థానం సాధించగా, బాలకల జట్టు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ పోటీల్లో జిల్లాకు చెందిన తొమ్మిది మంది క్రీడాకారులు రాష్ట్ర జట్లలో ప్రాతినిధ్యం వహించారు. వీరంతా ఫైనల్ పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి ఏపీ జట్లకు విజయాన్ని అందించారు. జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న ఏపీ బాలుర జట్టులో జిల్లాకు చెందిన కె.వేణు, కె.రోహిత్, జి.జశ్వంత్, సీహెచ్ శ్యామ్‌కుమార్, కె.రాఘవ, బాలికల జట్టులో ఎ.తేజ, పి.చైతన్యకుమారి, కె.అఖిల, ఎ.భవనేశ్వరి ప్రాతినిధ్యం వహించారు. జిల్లా క్రీడాకారులను సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి నాగేంద్ర, సీఈఓ వెంకటేశ్వరరావు, జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, పలువురు పీడీలు, పీఈటీలు అభినందించారు.

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
₹140	₹250	₹260

వైఎస్సార్‌సీపీలో భారీగా చేరికలు


వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, నగర పార్టీ నాయకులు

విజయనగరం: విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రతిపక్ష టీడీపీ, జనసేన పార్టీల నుంచి వైఎస్సార్‌సీపీలోకి భారీ వలసలు జరిగాయి. నగరంలోని 20, 38 డివిజన్‌లకు చెందిన 170 కుటుంబాలు ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్, వైఎస్సార్‌సీపీ విజయనగరం ఎమ్మెల్యే అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో మంగళవారం చేరారు. వారందరికీ కోలగట్లతో పాటు పార్టీ నాయకులు కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. నూతనంగా పార్టీలో చేరిన వారంతా నేటి నుండి వైఎస్సార్‌సీపీ కుటుంబ సభ్యులుగా, నిరంతరం సహాయ సహకారాలు అందించడమే కాకుండా అండగా నిలుస్తామని మాట ఇచ్చారు. ఈ సందర్భంగా కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ ప్రభుత్వ పాలనకు ఆకర్షితులై భారీ స్థాయిలో అధికార వైఎస్సార్‌సీపీలోకి చేరటం శుభ పరిణామంగా పేర్కొన్నారు. 20వ డివిజన్ కార్పొరేటర్ కంటుభుక్త తవిటిరాజు, 38వ డివిజన్ నాయకులు బొబ్బాది త్రినాధరావు, వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షులు ఆశపు వేణు, పార్టీ నాయకులు నారాయణప్పడు, కరణం రమణారావు, పత్తిగుళ్ళ కృష్ణమూర్తి, సుధీర్ కుమార్, సప్పా ప్రసాద్, రుద్రరాజు శ్రీనివాస రాజు, సోనీ, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన వైపు యువత


ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, బొత్స సాయిగురినాయుడు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరుతున్న పురిటిపెంట యువత

గజపతినగరం: మండలంలోని పురిటిపెంట గ్రామంలో టీడీపీ, జనసేనకు చెందిన 50మంది యువకులు ఎమ్మెల్యే అభ్యర్థి బొత్స అప్పలనరసయ్య సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వీరికి అప్పలనరసయ్య పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో లెంక శంకరరావు, సుంకరి గురినాయుడు, శనపతి ఉదయ్ కిరణ్, మునకాల రవి, సారికి శ్రీను, బాలి పవన్, లెంక మురళి మోహన్, లెంక నాని, గొర్లి దర్మారావు, కరణం రామకృష్ణ, శనపతి పవన్, మంత్రి శ్రీను, లెంక దుర్గాప్రసాద్, శీలా నారాయణ, గంగ్రేటి సింహాద్రి, నీలంశెట్టి హేమంత్, సుంకరి మోహన్ తదితరులు ఉన్నారు. వీరంతా పురిటి పెంట గ్రామ పెద్దలు సీనియర్ వైఎస్సార్ సీపీ నేతలు మండల సురేష్, కరణం ఆదినారాయణ ఆధ్వర్యంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ సీనియర్ నాయకుడు నారాయణ మూర్తి రాజు, జెడ్పీటీసీ సభ్యుడు గార తవుడు, మండల పార్టీ అధ్యక్షుడు బూడి వెంకటరావు, ఎమ్.సురేష్, కె.ఆదినారాయణ, రేగసురేష్, సన్యాశిరావు, గోపి తదితరులు అంతా పాల్గొన్నారు.

- పాతశ్రీరంగరాజపురం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త అగురు చిన్నయ్య (నారాయణప్పడు) ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పురిటిపెంట వైస్ సర్పంచ్ మండల సురేష్ పాల్గొన్నారు.

టీడీపీ, జనసేనకు రాంరాం


టీడీపీ, జనసేనల నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన ముక్కాం, చోడిపిల్లిపేట, కొంగవానిపాలెం వాసులతో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

భోగాపురం: మాట ఇస్తే మడమ తిప్పని వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ నెల్లిమర్ల ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మంగళవారం వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, వాసుపల్లి రెయ్యుడు, భోగిరాజు ఆధ్వర్యంలో ముక్కాం, చోడిపిల్లిపేట, కొంగవానిపాలెం గ్రామాలకు చెందిన సుమారు వంద కుటుంబాలు టీడీపీ, జనసేన పార్టీలను వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. వీరందరికి ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు పార్టీ కండువాలు కప్పి సాదర స్వాగతం పలికారు.

ఎమ్మెల్సీ విక్రాంత్ సమక్షంలో..


పార్టీలో చేరుతున్న వారికి కండువా వేసి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్సీ విక్రాంత్

రేగిడి: మండలంలో కొత్తచెలికానివలస గ్రామానికి చెందిన 70 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్ సీపీలోకి చేరాయి. మంగళవారం ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ వీరికి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. చంద్రబాబు చెప్పేది ఒకటి...చేసేది ఒకటని, ఆ పార్టీలో ఉన్నా ఏ ప్రయోజనం ఉండదంలేదని పార్టీలో చేరినవారంతా వెల్లడించారు. పార్టీలో చేరిన వారిలో టీడీపీ కార్యకర్తలు రాకోటి రామారావు, వావిలపల్లి కిరణ్‌కుమార్, వావిలపల్లి రామినాయుడు, రుంకు గణపతి, రుంకు తవిటినాయుడు, కొవ్వాడ గంగయ్య, వావిలపల్లి తిరుపతిరావు, పిసిని అచ్చుతరావు తదితరులు వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ గేదెల వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ కొవ్వాడ శ్రీరాములు, వావిలపల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి..


చీపురుపల్లి: టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర డిప్యూటీ కోఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు

చీపురుపల్లి: తుప్పుపట్టిన సైకిల్‌ను మరి తొక్కలేం బాబూ అంటూ టీడీపీ కార్యకర్తలు ఆ పార్టీను వీడి వైఎస్సార్ సీపీలో చేరుతున్నారు. అందులో భాగంగానే వంగపల్లిపేట గ్రామంలో పూర్వం నుంచి టీడీపీలో ఉన్న 20 కుటుంబాలు ఆ పార్టీను వీడాయి. గ్రామానికి వచ్చిన వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర డిప్యూటీ కోఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వారు పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. టీడీపీను వీడి వైఎస్సార్ సిపిలో చేరిన వారిలో రెల్లి అప్పలనాయుడు, రెల్లి హరి, గిరిడి అప్పారావు, వంగపల్లి శ్రీరాములు, గిరిడి గనేష్, జమ్ము వెంకటరమణ, లింగాల అప్పారావు, లింగాల సూరప్పడు, లింగాల బాగినాయుడు, లింగాల ఈశ్వరరావు, ముక్కు బోడయ్య, లింగాల లక్ష్మణ, లింగాల లతమ్మ, జమ్ము శ్రీరాములు, మేడిది అంజి, రెల్లి బుజ్జి, రెల్లి రాము తదితర కుటుంబాలు ఉన్నాయి. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మీసాల వరహాల నాయుడు, బెల్లాన వంశీకృష్ణ, గిరిడ రాందాసు, మీసాల శీతారాం, అప్పలనాయుడు, యల్లంటి శివ, బోడసింగి సత్యం, రెడ్డి లక్ష్మంనాయుడు, గవిడి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

నాడు దుర్భిక్షం.. నేడు సస్యశ్యామలం


కరువు కారణంగా విజయనగరం మండలం రాకోడు గ్రామంలో ఎండిపోయిన వరి పంట (ఫైల్)

- టీడీపీ హయాంలో కరువుతో ఇబ్బంది పడ్డ రైతులు
- వరుసగా నాలుగేళ్లు కరువు
- అధికారిక లెక్కల ప్రకారం 11,868 హెక్టార్లలో పంట నష్టం
- జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సమృద్ధిగా పంటలు


జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పండిన వరి పంట (ఫైల్)

విజయనగరం ఫోర్ట్: రాష్ట్రంలో టీడీపీ అధికారంలో ఉన్న 2014 - 2019 మధ్య కాలంలో రైతులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. వరుస కరువు పరిస్థితుల కారణంగా తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయి. పంటలు పండక తిండి గింజలకు కూడా రైతులు అవస్థలు పడ్డారు. ఐదేళ్ల కాలంలో ప్రతీ ఏటా విపత్తుల సంభవించడంతో రైతులు కోట్లాది రుపాయిలు నష్టపోయారు. అయితే అతివృష్టి లేదా అనావృష్టి సంభవించి పంటలకు నష్టం వాటిల్లింది. దీంతో రైతులు కోలుకోలేని తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారు. వరుస విపత్తుల వల్ల జరిగిన పంట నష్టానికి రైతులకు చెల్లించాల్సిన పరిహారంగాని ఇన్‌పుట్ సబ్సిడీగాని రైతులకు చంద్రబాబు సర్కార్ సకాలంలో చెల్లించలేదు. రైతులు మరింత ఇబ్బంది పడ్డారు.

2015 నుంచి 2018 వరకు జరిగిన పంట నష్టం వివరాలు

సంవత్సరం	పంట నష్టం (హెక్టార్లలో..)	రైతులు	నష్టం విలువ (రూ.కోట్లలో..)
2015	708	2877	3.06
2016	2,173	7743	1.06
2017	69.36	461	0.06
2018 ఖరీఫ్	8918	24,320	13.37

బీభత్సం సృష్టించిన హుద్‌హుద్

రాష్ట్రంలో ఎన్నడూ చూడని విధంగా తీవ్ర బీభత్సం సృష్టించించిన హుద్‌హుద్ తుఫాన్ చంద్రబాబు అధికారం చేపట్టిన మూడు నెలలకే సంభవించింది. ఇది సృష్టించిన బీభత్సం అంతా ఇంతా కాదు. ఉత్తరాంధ్ర కకావికాలం అయింది. ఈ గాయం నుంచి ఇంకా పూర్తి స్థాయిలో జనం తేరుకోలేదు. దీని వల్ల అధిక మొత్తంలో పంట నష్టంతో పాటు విద్యుత్ వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లింది.


వరుసగా నాలుగేళ్లు కరువు

టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో వరుసగా నాలుగేళ్లు కరువు ఏర్పడింది. 2014 నుంచి 2018 వరకు కరువు ఏర్పడింది. వేలాది ఎకరాల్లో పంటకు నష్టం వాటిల్లింది. 2015లో కరువు వల్ల 708.65 హెక్టార్లలో పంటకు నష్టం వాటిల్లింది. 2016లో కరువు వల్ల 2,173.04 హెక్టార్లలో, 2017లో కరువు వల్ల 69.36 హెక్టార్లలో పంటకు నష్టం వాటిల్లింది. 2018 ఖరీఫ్‌లో ఏర్పడ్డ కరువు వల్ల 8,918 హెక్టార్లలో పంటకు నష్టం వాటిల్లింది. మొత్తంగా నాలుగేళ్లలో 11,869.77 హెక్టార్లలో పంటలకు నష్టం వాటిల్లింది.

జగన్ పాలనలో సస్యశ్యామలం

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఐదేళ్ల పాటు రాష్ట్రంతో పాటు జిల్లా సస్యశ్యామలంగా ఉంది. వర్షాలు ఆశించిన స్థాయిలో పడడంతో పంటలు సమృద్ధిగా పండాయి. ఐదేళ్లలో కరువు పరిస్థితి లేదు. దీంతో రైతులంతా వైఎస్సార్ మాదిరి, జగన్ మోహన్‌రెడ్డి పాలన కూడా రామరాజ్యాన్ని తలపించిందని సంతోషిస్తున్నారు. రైతులు పండించిన పంటను ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి మద్దతు ధర రైతులకు కల్పించింది. పంట పెట్టుబడికి ప్రభుత్వం వైఎస్సార్ రైతు భరోసా కింద రూ.13,500 చొప్పున సాయం అందిస్తోంది. దీంతో రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసుకుని వ్యవసాయాన్ని కష్టంగా కాకుండా ఇష్టంగా చేస్తున్నారు.

జగన్ పాలనలో సస్యశ్యామలం



సీఎం జగన్ పాలన బాగుంది. ఐదేళ్ల పాటు వర్షాలు బాగా కురిసాయి. ఐదు సంవత్సరాలు పంటలు బాగా పండాయి. పంటలు సస్యశ్యామలమయ్యాయి. సాగునీటి కోసం ఏ రోజూ ఇబ్బంది పడలేదు. చంద్రబాబు పాలనలో కరువు వల్ల ప్రతి సంవత్సరం పంట ఎండిపోయేది. నీరు తోడుకుందామన్నా చెరువుల్లో నీరు లేని పరిస్థితి.

– రంధి నాగేశ్వరరావు, రైతు, పెదవేమలి గ్రామం

ప్రచారంలో దూకుడు

ఎన్నికల సమరం సమీపిస్తున్న వేళ బరిలో నిలిచిన అభ్యర్థులు ప్రచార జోరు పెంచారు. పార్టీ శ్రేణులు తరలి రాగా అభ్యర్థులు ఉత్సాహంగా ప్రచారం చేస్తున్నారు. చేసిన మేలు చూసి ఓటేయండని అభ్యర్థిస్తున్నారు. సంక్షేమం, అభివృద్ధి సాగాలంటే మళ్లీ తమకే ఓటేయాలని కోరుతున్నారు.

– సాక్షి నెట్‌వర్క్


సంతకవిటి: మండాకురిటిలో ఎన్నికల ప్రచారంలో విజయోస్తు అని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ నుదుట తిలకం దిద్ది, ఆశీర్వదిస్తున్న మహిళ


సంతకవిటి: మండాకురిటిలో ఎన్నికల ప్రచారంలో రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్


బొబ్బిలిలో ఎన్నికల ప్రచారంలో ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు


శృంగవరపుకోట: కాపుసోంపురంలో ఉపాధివేతనదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

ప్రజా సంక్షేమం కోరి...


పులిగుమ్మిలో టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ తదితరులు

మెరకముడిదాం: మండలంలోని పులిగుమ్మి గ్రామానికి చెందిన 20 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో మంగళవారం చేరాయి. చేరిన వారిలో తలచుట్ల తిరుపతిరావు, తలచుట్ల సింహాచలం, గొర్లె మహేష్, దేవర రామునాయుడు, బూర్లె కృష్ణ, గేదెల సూకారావు, పోలినాయుడు తదితర కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ పార్టీ కండువాలను వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను చూసి, చీపురుపల్లి నియోజకవర్గంలో మంత్రి బొత్స సత్యనారాయణ చేసిన అభివృద్ధిని ఆకర్షితులై పార్టీలో చేరామని తెలిపారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎస్‌వీరమణరాజు, తాడ్డి వేణుగోపాలరావు, కోట్ల విశ్వేశ్వరరావు, కెవి స్ఆర్‌కె.ప్రసాద్, బూర్లె నరేష్‌కుమార్, సత్తార్ జగన్మోహనరావు, స్థానిక పీఏసీఎస్ అధ్యక్షుడు కె.గుర్రాజు, ఎంపీటీసీ బోనెల గోపి, స్థానిక సర్పంచ్ బోనె లకన్నమ్మతో పాటు పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే సంక్షేమం


పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు, తదితరులు

బొబ్బిలి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పాలన మెచ్చి బాడంగి మండలం వాడాడ గ్రామంలో టీడీపీకి చెందిన 27 కూరాకుల కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. వీరికి బొబ్బిలి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పార్టీ కండువాలు వేసి మంగళవారం సాదరంగా ఆహ్వానించారు. ఏఎంసీ డైరెక్టర్ పూడి కృష్ణమూర్తి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పూడి సూర్యనారాయణ, సచివాలయ కన్వీనర్ గొట్టాపు రామారావు, మార్పిన సత్యంల ఆధ్వర్యంలో లోచర్ల తాతబాబు, తిరుపతిరావు, శంకరరావు, కృష్ణ, జామి లచ్చయ్య, జామి కృష్ణ, జామి దాలయ్య, ఎర్రయ్య, కోట సన్యాసిరావు, లోచర్ల పోలిపల్లి, సత్యం తదితర కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. కార్యక్రమంలో కూరాకుల కార్పొరేషన్ డైరెక్టర్ కోట పెదరాములు, మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.